క్లుప్తంగా

వైద్య శిబిరాల తనిఖీ


మాట్లాడుతున్న డాక్టర్ ప్రమోద్‌కుమార్

సుల్తానాబాద్: గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాలను జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ తనిఖీ చేశారు. మందులు, ప్రాథమిక వైద్య చికిత్స తదితర అంశాలపై ఆరా తీశారు. వైద్యులు శ్రీజ, సుధాకర్‌రెడ్డి, రాజమౌళి, వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ

జూలపల్లి: మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకొని జరుపుకునే మిలాద్-ఉన్-నబీ పండుగను ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జూలపల్లి మండల కేంద్రంతోపాటు వడ్కాపూర్, పెద్దాపూర్ గ్రామాల మసీదులలో ప్రార్థనలు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొద్దుల లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

కరాటే పోటీల్లో పతకాలు


పతకాలు సాధించిన విద్యార్థులు

మంథని: ఆలిండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటినట్లు కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య సోమవారం తెలిపారు.

విద్యాసామగ్రి పంపిణీ


సామగ్రి అందిస్తున్న ఎస్సై నరేశ్

ముత్తారం: ముత్తారంలోని వినాయక మండపంలో ఎస్సై నరేశ్ సోమవారం పూజలు చేశారు. గ్రామానికి చెందిన బత్తుల రాము స్థానిక విద్యార్థులకు ఆయన చేతులమీదుగా నోట్‌బుక్స్, పెన్నులు ఇతర సామగ్రి పంపిణీ చేశారు.

పేద కుటుంబానికి రూ.10 వేలు


ఆర్థికసాయం అందిస్తున్న ఎస్సై అశోక్‌రెడ్డి

ఓదెల: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన పైడిపల్లి శృతి-కుమార్ దంపతులది నిరుపేద కుటుంబం. గణేశుని నిమజ్జనం సందర్భంగా సోమవారం స్థానికుడు మచ్చ నర్సింగం ఇచ్చిన రూ.10 వేలను పొత్కపల్లి ఎస్సై అశోక్‌రెడ్డి చేతులమీదుగా వారికి అందజేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు చొప్పరి రాజయ్య, కాంగ్రెస్ నాయకులు ఎండీ.రఫీ, నాయకులు మేక శ్రీనివాస్, ఉడిగె సదయ్య, తోట కొంరయ్య, బాషుమియా పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు ఆర్థికసాయం

జ్యోతినగర్: రామగుండం మూడో డివిజన్ జంగాలపల్లికి చెందిన కూనారపు పోశం-వెంకటలక్ష్మి దంపతుల కూతురు సిరి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతోంది. వారిది పేద కుటుంబం కావడంతో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, మందల రమాదేవి, కొండు రమాదేవి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు చికిత్స నిమిత్తం సోమవారం రూ.5 వేలు అందించారు.

హిందీ పక్షోత్సవాలు ప్రారంభం

జ్యోతినగర్: ఎన్టీపీసీలో హిందీ పక్షోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 28వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో ఢిల్లీలో రెండురోజుల పాటు నిర్వహించిన సదస్సులో రామగుండం ప్రాజెక్టు ఈడీ కేదార్ రంజన్ పాల్గొన్నారు. హిందీ భాషను స్వచ్ఛందంగా స్వీకరించాలని ఆయన సూచించారు. హిందీ భాషను అగ్రగామిగా నిలిపేందుకు ఎన్టీపీసీ వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.

నేడు ప్రజాపాలన దినోత్సవం

పెద్దపల్లిరూరల్: కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తామరు. ఈ కార్యక్రమానికి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద హాజరవుతారు. ఉదయం 10గంటలకు జాతీయ జెండావిష్కరణ, గౌరవ వందన స్వీకారం సందేశం ఉంటాయి.


మంథని గోదావరిలో క్రేన్ సాయంతో వినాయక నిమజ్జనం



సుల్తానాబాద్‌లో లక్కీ డ్రా విజేతలకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం బల్దియా గణనాథుడు


అప్పన్నపేటలో గణేశుని విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు

వెళ్లిరావయ్యా.. గణపయ్య


ధర్మారంలో నృత్యం చేస్తున్న చిన్నారులు


కాల్వశ్రీరాంపూర్‌లో..


ముత్తారం మానేరులో కస్తూరిబా టీచర్లు..


కమాన్‌పూర్ పెద్దపల్లిలో..


జ్యోతినగర్‌లో..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాలను భక్తులు సోమవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా చెరువులు, కుంటలు, వాగుల వద్ద సందడి వాతావరణం కనిపించింది. పోలీసులు, ఇతర శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి వెళ్తున్న వివిధ ప్రాంతాల వినాయక విగ్రహాలకు వీహెచ్‌పీ నాయకులు స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనానికి పంపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏసీపీ రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

రామగుండం: రామగుండం శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో గణేశునికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పూజలు చేశారు. రామగుండం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ కూడలిలో పులిహోర పంపిణీ చేశారు.

మంథని: మంథని, కమాన్‌పూర్, ముత్తారం, రామగిరి మండలాలతోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం నుంచి గణేశుని విగ్రహాలను సోమవారం మంథని గోదావరి నదికి తీసుకువచ్చి, నిమజ్జనం చేశారు. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సింగరేణి సంస్థకు చెందిన క్రేన్‌ను తీసుకువచ్చారు. సింగరేణి రెస్క్యూ టీం, ఫైర్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. సీఐ రాజు, ఎస్సై రమేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, కమిషనర్ మల్లికార్జున్ తదితరులు పర్యవేక్షించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల, సుగ్లాంపల్లి గ్రామాల్లో సోమవారం గణేశుని విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. వినాయక మండపాల వద్ద లక్కీ డ్రా తీసి, విజేతలకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతులమీదుగా బహుమతి అందజేశారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు శ్రవణ్‌కుమార్, వేణుగోపాల్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, నాయకులు ఉన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో


రామగుండంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పూజలు

పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ: గోదావరిఖని విఠల్‌నగర్‌లోని అమ్మపరివార్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాన్ని సోమవారం ఆటోలో గోదావరి నదికి తరలించి, నిమజ్జనం చేశారు. చిన్నారులు నృత్యం చేస్తూ గణనాథునికి వీడ్కోలు పలికారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలోని గణేశుడు సోమవారం గంగమ్మ ఒడికి చేరాడు. అంతకుముందు మేయర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, విగ్రహ దాత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. గంగానగర్‌లోని గోదావరినది వరకు శోభాయాత్ర వెళ్లి, నిమజ్జనం చేశారు. బల్దియా మహిళా ఉద్యోగుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

ధర్మారం: మండల కేంద్రం మీదుగా రాయపట్నం గోదావరి నదికి తరలుతున్న గణేశుని విగ్రహాలకు వీహెచ్‌పీ నాయకులు స్వాగతం పలికారు. వీహెచ్‌పీ గణేశ్ ఉత్సవ సమితి మండల అధ్యక్షుడు ఈరవేని రాజ్‌కుమార్, గోరక్షణ సమితి అధ్యక్షుడు ఇసంపెల్లి వెంకన్న, కరీంనగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, నాయకులు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్మారం మండలంలో ఊరూరా ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను భక్తులు సోమవారం సాయంత్రం నిమజ్జనం చేశారు.

కమాన్‌పూర్: మండలంలోని గణనాథుని విగ్రహాలను సోమవారం ఊరేగింపుగా తీసుకెళ్లి, గుండారం రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు. ఏర్పాట్లను పెద్దపల్లి డీపీసీ చేతన, మండల అధికారులు పరిశీలించారు.

జూలపల్లి: మండలంలో సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. గ్రామాల్లోని చెరువుల్లో, జూలపల్లి హుస్సేన్‌మియా వాగులో నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీలు, ఎస్సై శ్రీధర్ తన సిబ్బందితో పర్యవేక్షించారు.

రామగిరి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు విగ్రహాలను సోమవారం స్థానిక చెరువులు, కుంటల వద్దకు తరలించి, నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తుల కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ముత్తారం: మండలంలోని ఓడేడ్, ముత్తారం, పారుపల్లి, అడవిశ్రీరాంపూర్, కేశనపల్లి, ఖమ్మంపల్లి, లక్కారం తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనం జరిగే మానేరు నది, చెరువులను మంథని సీఐ రాజు పరిశీలించారు. ఎస్సై నరేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు ఉన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ జ్యోతినగర్ ఏరియాలోని వినాయక విగ్రహాలను సోమవారం గోదావరినదిలో నిమజ్జనం చేశారు. డప్పుచప్పుళ్లు, భక్తుల కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని వినాయక విగ్రహాలను సోమవారం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. భక్తుల నృత్యాలు, కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి. స్థానిక తెలంగాణ చౌరస్తాలో కాలనీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగతం స్టేజీని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ ప్రారంభించారు. స్వాగత స్టేజీ వద్దకు వచ్చిన షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా గణనాథుని విగ్రహానికి జీఎం పూలమాల వేశారు.

ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లి గేట్‌లో సోమవారం నిర్వహించిన వినాయక శోభాయాత్ర ఆకట్టుకుంది. మహిళల కోలాట నృత్యాల మధ్య గణేశుని విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి, నిమజ్జనం చేశారు.

ఓదెల: మండలంలోని 22 గ్రామాల్లో గణేశుని విగ్రహాలను మానేరు నది, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. నిమజ్జన ప్రదేశాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్‌రెడ్డి, ఏఎస్సై సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మాజీ ఎంపీపీలు బాలె మల్లీశ్వరి, సారయ్య గౌడ్, సంపత్ యాదవ్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు లంక సదయ్య, వంగళ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య పాల్గొన్నారు. ఎస్సై వెంకటేశ్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.


గోదావరిఖనిలో..


అబ్బాపూర్‌లో..


ఉప్పరపల్లి చెరువులో..


ఎల్కలపల్లి గేట్‌లో..


గోదావరిఖనిలో నృత్యం చేస్తున్న ఆశ్రమ పిల్లలు





కల్వచర్లలో కోలాట నృత్యాల మధ్య తరలుతున్న గణనాథుడు, యైటింక్లయిన్‌కాలనీ: గణనాథునికి పూలమాల వేస్తున్న ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ, అడవిశ్రీరాంపూర్‌లో చెరువును పరిశీలిస్తున్న సీఐ రాజు, గట్టెపల్లిలో వినాయక శోభాయాత్ర..

సింగరేణి వార్తలు

ఓజోన్‌తోనే మానవాళికి మనుగడ

• ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: ఓజోన్‌తోనే మానవాళి మనుగడ సాధ్యమని ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. సోమవారం గోదావరిఖని బంగ్లాస్ ఏరియాలో ప్రపంచ ఓజోన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓజోన్ పొర రక్షణకు అందరిలో అవగాహన తీసుకురావాలని పేర్కొన్నారు. పర్యావరణ అనుకూల పద్ధతుల ద్వారా అది క్షీణించకుండా కాపాడాలని సూచించారు. ఓజోన్ పొర దెబ్బతింటే మనుషుల్లో చర్మ కేన్సర్లు వస్తాయని, పర్యావరణ సమస్యలు పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత కరపత్రాలను


కరపత్రం ఆవిష్కరిస్తున్న జీఎం లలిత్‌కుమార్, అధికారులు

ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్, గుప్తా, కిరణ్‌బాబు, కిరణ్‌రాజ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, చిలక శ్రీనివాస్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

16 మంది సర్వే అధికారుల బదిలీ

గోదావరిఖని: సింగరేణి సంస్థలో 16 మంది సర్వే అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం సీఆర్‌పీ/పీఈఆర్/సీ/26/3114 పేరిట సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి..

పేరు	హోదా	ప్రస్తుతం	బదిలీ
కె.మధుసూదన్	ఎస్ఎస్‌వో	జీవీఆర్‌వోసీ-2	కొత్తగూడెం
డి.వెంకటేశ్వర్లు	ఎస్ఎస్‌వో	జీకేవోసీ	సేఫ్టీ కార్పొరేట్
జి.లక్ష్మిరాజు	ఎస్ఎస్‌వో	ఓసీపీ-2	ఏఎస్‌వో, ఆర్జీ-1
సీహెచ్.శ్రీనివాస్	డీవైఎస్ఎస్‌వో	పీకేవోసీ	సర్వే, కార్పొరేట్
ఎ.నర్సింహారావు	డీవైఎస్ఎస్‌వో	పీపీ	పీకేవోసీ
బి.నరేశ్	సర్వే అధికారి	కేవోసీ-2	జీవీఆర్‌వోసీ-2
వి.సజన్‌కుమార్	సర్వే అధికారి	ఏఎల్‌పీ	స్కానర్ టీం, ఆర్జీ
జి.రవీందర్‌కుమార్	సర్వే అధికారి	స్కానర్‌టీం	ఓసీపీ-2
ఎస్.ప్రసాద్‌వర్మ	సర్వే అధికారి	ఆర్కే-6	ఐకే-1ఎ
పి.కోటేశ్వర్‌రావు	సర్వే అధికారి	ఐకే-1ఎ	ఏఎల్‌పీ
టి.వెంకటేశ్వర్లు	సర్వే అధికారి	ఓసీపీ-1	కార్పొరేట్
బి.నాగేశ్వర్‌రావు	సర్వే అధికారి	జేకే-5	జీవీఆర్ వోసీ-2
డి.గంగాధర్	సర్వే అధికారి	జీవీఆర్‌వోసీ-2	కేవోసీ-2
అబ్దుల్‌నబి	సర్వే అధికారి	ఓసీపీ-2	ఓసీపీ-1
ఎ.భాస్కర్	సర్వే అధికారి	ఆర్జీ-2	ఏఎస్‌వో, ఆర్జీ-1
పి.రవీందర్	సర్వే అధికారి	ఆర్జీ-1	ఓసీపీ-2

టీచర్‌కు సన్మానం


అంజన్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

జ్యోతినగర్: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందుకున్న ఎన్టీపీసీ జెడ్పీ హైస్కూల్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడు అంజన్‌కుమార్‌ను రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సోమవారం సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రమేశ్, రవీందర్, ఆంజనేయశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-3 సివిల్ అధికారికి సన్మానం


సివిల్ అధికారి రాజేంద్రప్రసాద్‌ను సత్కరించిన కాంట్రాక్టర్లు

రామగిరి: ఇంజినీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆర్జీ-3 ఏరియా సివిల్ అధికారి రాజేంద్రప్రసాద్‌ను సివిల్ కాంట్రాక్టర్లు సన్మానించారు. అధికారులు ఎస్.రామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, రంజిత్, కాంట్రాక్టర్లు మూల్మూరి శ్రీనివాస్, కొమ్ము కుమార్, ఉగ్గె కుమార్, హైదర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ

రామగిరి: ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2 గనిలో సోమవారం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీలను పంపిణీ చేశారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ మనోహర్, వెల్ఫేర్ ఆఫీసర్ మురళి, కార్మికులు పాల్గొన్నారు.

'మార్గదర్శకుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య'


విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జీఎంలు, అధికారులు

రామగిరి: దేశంలోని ఇంజినీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గదర్శకుడని, ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ఎస్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంజినీర్స్ డే నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళి అర్పించారు. మైనింగ్ ఇంజినీర్ జీ.రఘుపతి, సివిల్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణలను సన్మానించారు. ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి రాజారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-1 స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్‌గా సంతోష్‌రెడ్డి

గోదావరిఖని: ఆర్జీ-1 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా జీఎం లలిత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, చీఫ్ కో-ఆర్డినేటర్‌గా పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, గౌరవ కార్యదర్శిగా సీనియర్ పీవో సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేశ్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్‌గా సంతోష్‌రెడ్డిని నియమించారు. అన్ని క్రీడలకు కెప్టెన్లను ఎంపిక చేశారు.

మండపాల్లో గణనాథుని లడ్డూల వేలం


లడ్డూతో ఏఈ సాయిచంద్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం 39 వ డివిజన్ గౌతమినగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం గణేశుని లడ్డూకు వేలం పాట నిర్వహించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ సాయిచంద్ రూ.20 వేలకు దక్కించుకున్నారు.



లడ్డూలతో అంజయ్య, అరుణ-సదయ్య

రామగిరి: కల్వచర్ల గోకుల్‌నగర్ గణేశుని లడ్డూను బనుక అంజయ్య రూ.45,116కు దక్కించుకున్నారు.

ఓదెల: బాయమ్మపల్లె హనుమాన్ ఆలయంలో గణేశుని లడ్డూను నల్ల గొండ అరుణ-సదయ్య రూ.4,555కు దక్కించుకున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



జ్యోతినగర్: పర్యావరణ పరిరక్షించాలని ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు అన్నారు. పర్మినెంట్ టౌన్‌షిప్‌లో స్వచ్ఛతా పక్షోత్సవాల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈనెల 30వ వరకు నిర్వహించే పక్షోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఉద్యోగ గుర్తింపు సంఘం, వివిధ యూనియన్ల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు తదితరులున్నారు.

సింగరేణి కార్మికుడి మృతి

గోదావరిఖని: స్థానిక ఐబీ కాలనీలో నివాసం ఉంటున్న బానోత్ హరిసింగ్(60) అనే సింగరేణి కార్మికుడు సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడన్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.